## రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం

### - ఉమామహేశ్వరనాయుడు


ఛలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమానికి బయల్దేరుతున్న టీడీపీ నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, జులై 7 ప్రభాతవార్త :** రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వర నాయుడు అన్నారు. శుక్రవారం రైతుల కోసం ఛలో కలెక్టరేట్ ధర్నాకు ఉమా క్యాంపు కార్యాలయం నుంచి వందలాది మంది భారీగా బయల్దేరారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ.. రైతు దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం పర్యటనకు రావడం సిగ్గుచేటు అన్నారు. ఇదే కళ్యాణదుర్గంలో ప్రతిపక్షంలో ఇచ్చిన మాట, గత రెండు సంవత్సరాల క్రితం రాయదుర్గం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి హోదాలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మరోసారి ఈ ప్రాంత ప్రజలను కల్లబొల్లి మాటలతో మోసం చేయడానికి వస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునినియోజ కవర్గంలో 114 చెరువులకు నీరు ఇచ్చే బ్రాంచ్ కెనాల్ కోసం 960 కోట్లు నిధులు విడుదల చేసి 20 శాతం పనులు పూర్తి చేశామన్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత గంపెడు మట్టి కానీ ఒక క్యూబిక్ మీటర్ కాంక్రీట్ కానీ వేయకుండా రైతుల ప్రభుత్వమని చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. అందుకోసం అనంతపురం కలెక్టరేట్ వద్ద రైతులు, కార్యకర్తలతో కలసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని ఇప్పుడైనా రైతులను ఆదుకోవాలని సూచించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరు ఇచ్చి ఉంటే ప్రతిపక్ష పార్టీగా అభినందించి స్వాగతం పలికే వాళ్లమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ నేత ఉమామహేశ్వరనాయుడు

## ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం


ఎంఆర్‌పిఎస్ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూలై 7 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన లేపాక్షిలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఆర్‌పిఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి సర్పంచు ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల అభ్యున్నతికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎంఆర్‌పిఎస్‌ను స్థాపించి అనేక పోరాటాలు ద్వారా మాదిగల ఆత్మగౌరవం కాపాడడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు నరసింహులు, పులమతి నారాయణప్ప, వివి రమణ, మైదుగోళం నాగరాజు, మేస్త్రీ మధు, మద్దిపి అశ్వర్థప్ప, శివ, నవీన్, జనార్ధన్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూలై 7 ప్రభాతవార్త :** మండలంలోని కోడిపల్లి గ్రామానికి చెందిన నాగభూషణ కొన్ని రోజుల క్రితం గుండె జబ్బుతో బాధపడుతూ మృతి చెందాడు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. వాళ్ల జీవనం గడవక చాలా కష్టపడుతున్న విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు 1993-94లో చోళసముద్రంలో 10వ తరగతి చదువుకున్న స్నేహితులు అందరూ చేయి చేయి కలిపి వారి కుటుంబానికి 17,350 రూపాయల ఆర్థికసాయం అందచేశారు.

## తెగిపోయిన కల్వర్టుకు తాత్కాలిక మరమ్మతులు

**లేపాక్షి, జూలై 7 ప్రభాతవార్త :** మండలంలోని కంచిసముద్రం పంచాయతీ పరిధిలో బయన్నపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై వున్న కల వర్టు గతంలో కురిసిన భారీ వర్షాలకు తెగిపోయి రాకపోకలకు పూర్తిగా ఇబ్బందిగా వుండడంతో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి కల్వర్టును మంజూరు చేసి పూర్తిస్థాయిలో నిర్మించడానికి సమయం పడుతుందని తాత్కాలిక మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తామని వెంటనే కల్వర్టును ఏర్పాటు చేయడానికి కావాల్సిన రింగులు, సామాగ్రిని అందిస్తామని చెప్పిన విధంగా శుక్రవారం రింగులుకావాల్సిన సామాగ్రినిఅందచేయడంతో బయన్న పల్లి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు బి.నాగలింగారెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు సి.రవి, నాయకులు చితంబరరెడ్డి, నాగరాజు, మంజునాథ్, లక్ష్మన్న, శంకర్‌రెడ్డి, వెంకటేష్, ఐటిడిపి సోము, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మఒడి వృద్ధాశ్రమంలో ప్రగతి పథం యూత్ అసోషియేషన్ నిత్యావసర వస్తువుల వితరణ




నిత్యావసర సరుకులను అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జులై 7 ప్రభాతవార్త** ప్రగతి పథం యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్. గురుగు బాలాజీ జన్మదినం సందర్భంగా స్థానిక అమ్మ ఒడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు నితా వసర వస్తు వులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులు గా ఐక్య రాజ్య సమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్, డాక్టర్ రవి తేజ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, ప్రగతి పథం సంస్థ అధ్యక్షులు జయమారుతి, సభ్యులు శేషాద్రి, తుకారాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసాటి భరత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవా గుణం అలవర్చుకుని తమవంతుగా సమా జానికి సేవలు అందించాలి అని పేర్కొన్నారు. అలాగే వృద్ధులకు రోజూ వారి జీవితంలో తీసుకోవాల్సిన ఆరోగ్య పరమైన లక్షణాలపై వారికి వివరించారు. అలాగే మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గురుగు బాలాజీ పాల్గొని వృద్ధులకు మా నసిక, ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పిస్తూ ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ రోజు ఒత్తిడికి గురికాకుండా యోగా ధ్యానం వంటివి చేయాలని పేర్కొన్నారు.

## దళితులపై చిన్న చూపు చూడడం వైసిపి నాయకుల నైజం

### - ఎంపిటిసి భర్త ఆరోపణలు అవాస్తవం
### - టిడిపి నాయకులు నైజం కాదు


మాట్లాడుతున్న టిడీపీ నాయకులు

**కుందుర్పి, జులై 7 ప్రభాతవార్త :** గురువారం మండల కేంద్రమైన కుందుర్పి మండల అధ్యక్షురాలు కమలమ్మ భర్త నాగరాజు టీడీపీ నాయకులపై చేసినటువంటి ఆరోపణలు అవాస్తవం అని కుందుర్పి టీడీపీ ఎస్సీ ఎల్ అధ్యక్షులు వెట్టి, హనుమంతరాయుడు మాజీ డీలర్ ఓబులేసులు శుక్రవారం తీవ్రంగా వారి వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా వారు స్థానిక హీరో హోండా షోరూమ్ వద్ద టిడిపి నాయకులు విలేకరుల సమావేశంలో దళిత మహిళ తహశీల్దారు కావడంతో అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుందుర్పి మాజీ సర్పంచు, పెద్ద నరసింహప్ప ఆరోపించారు. కానీ నరసింహప్ప దళిత తహశీల్దారును చిన్నచూపు చూశాడని అనవసరమైన ఆరోపణలు నాగరాజు చేయడం తగదని హితవు పలికారు. ఏపి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల్లోనే దళితుడైన డాక్టర్ సుధాకర్‌ను రోడ్డుపై బట్టలు విప్పి, రెండు చేతులను వెనక్కి కట్టినారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే ఎంపిపి భర్త నాగరాజుకు ఈ ఘటన జరిగినప్పుడు దళితులు ఎదుఒర్కన్న కన్నీటి బాధలు కనబడలేదా..? దళితులు అప్పుడు అధికారులు కనబడలేదా..? మరి అని ప్రశ్నించారు. ఒక్కసారి నీవు ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితబోధ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత దళితులకు 26 సంక్షేమ పథకాలు రద్దు చేస్తే, నీ పౌరుషం ఎక్కడ ఉంది అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి జి.రవి, అనంతపురం పార్లమెంట్ కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి నాగరాజు, కుందుర్పి పంచాయితీ కన్వీనర్ రంగనాథ, బూత్‌కన్వీనర్ మరిస్వామి, ఏ.ప్రసాద్, ఎల్.లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ కన్వీనర్‌గా రామకృష్ణారెడ్డి

రామకృష్ణారెడ్డి

**ధర్మవరం, జూలై 7, ప్రభాతవార్త:** ధర్మవరం నియోజకవర్గ రెడ్డి కుమ్యూనిటీ కన్వీనర్‌గా పి.రామకృష్ణారెడ్డిని నియమించి శుక్రవారం నియామక పత్రం అందించడం జరిగిందని రెడ్డి మమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీలో అందరినీ కలుపుకోని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి సొసైటీని మరింత బలోపేతం చేస్తానన్నారు. ఈ సందర్భంగా రాయపరెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డిలకు రామకృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## ధర్మవరం చేనేతల జోలికి వస్తే ఊరుకోం

### - పరిటాల శ్రీరామ్


ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్

**ధర్మవరం, జూలై 7, ప్రభాతవార్త:** ధర్మవరం చేనేతల జోలికి వస్తే ఊరుకోమని, పట్టు చీరలు అప్పుగా ఇచ్చి డబ్బు అడిగితే దాడి చేస్తారా? ఇది చేనేత వ్యవస్థపై జరిగిన దాడి అని, దీని వెనుక ఎవరున్నా కఠినంగా శిక్షించాలని ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ విజయవాడ ఘటనపై తీవ్రంగా స్పందించారు. ఈ సదర్బంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులకు లమెరికా నుంచి ఫోన్ చేసి బాధితులకు జరిగిన దాడిని గూర్చి లడిగి తెలుసుకున్నారు. విజయవాడ వస్త్ర వ్యాపారి వైసీపీ నేత ఆలయ సిల్క్స్ అధినేత అవినాష్ ధర్మవరం చేనేత వ్యాపారులపై చేసిన దాడి దారుణమని, వ్యాపారులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి, చీరలు విక్రయిస్తుంటారని, ఈ క్రమంలో మీకు కేవలం నమ్మకం మీద లక్షల విలువ చేసే చీరలు ఇస్తే ఇలా దాడులు చేస్తారా అంటూ మండిపడ్డారు. దాడి చేసిన అవినాష్ వైసీపీ నేతగా చెబుతున్నారని, ఆయన ఏ పార్టీ వాడైనా కఠినంగా శిక్షించాలన్నారు. సదరు వైసీపీ నేత అవినాష్ ఇంకా చాలా మందికి అప్పు ఉన్నట్లు తెలుస్తోందని, వారందరికీ డబ్బు తిరిగి ఇచ్చేలా చేయడమే కాకుండా అతనిపై చర్యలు తీసుకోవాలని శ్రీరామ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో టీడీపీ బాధితుల పక్షాన పోరాడుతుందన్నారు. ధర్మవరంలో చేనేతలకు అండగా తెలుగుదేధం పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు.


## విజయవాడలో జరిగిన దాడికి నిరసనగా ధర్మవరంలో వారం పాటు చేనేత షాపులు బంద్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**ధర్మవరం, జూలై 7, ప్రభాతవార్త:** ధర్మవరం పట్టు చీరల వ్యాపారస్తులైన కోటం ఆనంద్ గిర్రాజు శశిలపై విజయవాడకు చెందిన ఆలయ సిల్క్స వస్త్ర అధినేత అవినాష్ గుప్తా దాడికి నిరసనగా ధర్మవరంలో వారం రోజులు పాటు పట్టు చీరల షాపులను బంద్ చేస్తున్నట్లు సంఘం నాయకులు గడ్డం శ్రీనివాసులు, దాసరి లక్ష్మీనారాయణ, గిర్రాజు రవి, గిర్రాజు నగేష్ తెలిపారు. ఈ సందర్బంగా శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇంటికి బాధితులు కోటం ఆనంద్ గిర్రాజు శశిలతో పాటు పట్టు చీరల వ్యాపారస్తుల సంఘం నాయకులు వెళ్లి దాడి జరిగిన విషయాన్ని వారు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అప్పటికి అప్పుడే ఎస్పితో ఫోన్ ద్వారా మాట్లాడి, విజయవాడ వస్త్ర అధినేతను అరెస్టు చేయాలని కోరారు. స్పందించిన ఎస్పి అవినాష్ గుప్తాను అరెస్టు చేశామని తెలిపారు. ధర్మవరం చీరల వ్యాపారస్తులపై ఇటువంటి దాడులు జరగడం చాలా బాధాకరమని, అవినాష్ గుప్తా లాంటి వారిపై కఠిన చర్యలతో పాటు శిక్ష పడే విధంగా తాను చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వ్యాపారస్తులు ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టు చీరల వ్యాపారస్తుల నాయకులు నీలూరి ప్రకాష్, జీవీ ప్రసాద్, కోటమ్ రవి, సిద్ధి రాజేష్, కాచర్ల అంజి, జయరాం రెడ్డి, ఓంకార్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉంటే ప్రతి ఇంటికీ రెండో పెన్షన్

### - వైకాపా జిల్లా ఎస్టీ సెల్ జిల్లాప్రధాన కార్యదర్శి రవికుమార్ నాయక్


మాట్లాడుతున్న రవికుమార్ నాయక్

**శింగనమల, జులై 7 ప్రభాతవార్త :** అర్హత ఉంటే ప్రతి ఇంటికీ రెండో పెన్షన్ అందించేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చక్రాయపేట పంచాయితీ బండమీదపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.. వికలాంగులు, వితంతువులతోపాటు మరి అర్హత ఉన్న వారికి రెండో పెన్షన్ ఇచ్చేందుకు వాలెంటీర్ల ద్వారా సర్వే చేస్తున్నట్లు కచ్చితంగా ప్రతి ఇంటికీ రెండో పెన్షన్ అందించి జగనన్న అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## బస్సులు ఏర్పాటు

**హిందూపురం టౌన్, జూలై 7 ప్రభాతవార్త**

హిందూపురం ఆర్టీసి డిపో నుండి పరిగి మండలం, చిలమత్తూరు మండలం, హిందూపురం రూరల్, తదితర ప్రాంతాల్లోని కళాశాలల విద్యార్థుల కోసం ఆర్టీసి అధికారులు బస్సులు ఏర్పాటు చేశారు. ఎస్‌ఎఫ్ఐ విద్యార్థి సంఘం బాబావలి ఆధ్వర్యంలో ఇటీవల దూర ప్రాంతాల విద్యార్థుల కోసం బస్సులు నడపాలని వినతిపత్రాలు సమర్పించడంతో స్పందించిన అధికారులు ఆర్టీసి బస్సులను పునఃప్రారంభించారు.

## హ్యూమన్‌రైట్స్ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షునిగా ఖలీల్


ఆర్‌కె ఖలీల్

**హిందూపురం, జూలై 7 ప్రభాతవార్త :** అంతర్జాతీయ హ్యూమన్‌రైట్స్ పరిరక్షణ కమిటీ ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా హిందూపురంకు చెందిన ఆర్‌కె ఖలీల్‌ను ఆ సంస్థ నియమించింది. ఈ సందర్భంగా ఖలీల్ మాట్లాడుతూ తనను హ్యూమన్‌రైట్స్ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మానవహక్కుల పరిరక్షణ కొరకు పోరాడుతానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఖలీల్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

## రేపు గిరిప్రదక్షిణ

**హిందూపురం, జూలై 7 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలో వెలసిన శ్రీగుడ్డం రంగనాథస్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం 6.45 గంటలకు స్వామివారి గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ పేర్కొంది. స్వామివారి గిరిప్రదక్షిణలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామివారి కృతపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్, జూలై 7 ప్రభాతవార్త :** ఎంఆర్‌పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్బంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం సతీష్‌కుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడిచినప్పటికి అణగారిన జాతి అట్టడుగన అన్నింటిలో వెనుకబడిందని మాదిగ జాతికి గుర్తింపు తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో 29 ఏళ్ల క్రితం మందకృష్ణ మాదిగ ఎంఆర్‌పిఎస్ ప్రారంభించారని విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న మాదిగల అభ్యున్నతి కోసం ఎంఆర్‌పిఎస్ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. మందకృష్ణమాదిగ పోరాటాల ఫలితంగా ప్రస్తుతం సమాజంలో మాదిగలకు కొంత వరకు గుర్తింపు లభించిందన్నారు. మాదిగలందరూ హక్కుల కోసం ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లైఫ్‌వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్, కౌన్సిలర్ సతీష్, ఆంజనేయులు, రామకృష్ణ, బాబయ్య, తదితరులు పాల్గొన్నారు.


## సరికొత్తగా కియా స్టెల్లోస్

### 14 నుంచి బుకింగ్‌లు ప్రారంభం -25 నుంచి విక్రయాలు

**అనంతపురం కల్చరల్, జులై 7 ప్రభాతవార్త :** ఉమ్మడి అనంత జిల్లా పెనుకొండ కేంద్రంగా ఉన్న కియా కార్ల సంస్థ తమ స్పోర్ట్స్ వినియోగ వాహనం (ఎస్ యూవీ) స్టెల్లోస్ ఆధునీకరించిన మోడల్‌ను మంగళవారం ఆవిష్కరించిన విషయం తెలిసిందే,. భారత ప్రయాణికుల వాహన విపణిలో ప్రస్తుత 7 శాతం వాటాను సమీప భవిష్యత్తులో 10 శాతా నికి పెంచుకునేందుకు కియా 2.0 వ్యూహ్యాన్ని సంస్థ అనుసరించ నుంది. ఇందులో భాగంగానే కొత్త స్టెల్లోస్‌ను తీసుకొచ్చింది. ఇంటీరియర్స్ సరికొత్తగా ఉండడంతో పాటు లెవల్-2 అడ్వాన్స్డ్ డ్రైవర్ అసిస్టెంట్స్ సిస్టమ్ వంటి భద్ర తా ఫీచర్లు ఈ కారులో అమర్చినట్లు సంస్థ తెలిపింది. 1.5 లీటర్ పెట్రోల్, డీజిల్ పవర్ ట్రైయిన్లతో మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాని స్మిషన్లలో లభిస్తుంది. ఈ నెల 14 నుంచి బుకింగ్‌లు, 25 నుంచి విక్రయాలు ప్రారం భిస్తామని 18 ట్రిమ్లలో ఈ మోడల్ లభిస్తుందని కంపెనీ తెలిపింది. భారత్ లో 2025 నాటికి మరో 3 కొత్త మోడల్స్‌ను తీసుకొచ్చే ప్రణాళిలో కియా ఉంది. ఇందులో 2 విద్యుత్ వాహనాలే. 2030 నాటికి తమ మొత్తం వాహ న విక్రయాల్లో విద్యుత్ వాహనాలు ( ఈవిల) వాటా 20 శాతం ఉండాలన్నది సంస్థ యోచన. 2025కు 2 ఈవి మోడళ్లు, ఒక ఐసిఈ మోడల్ అందుబాటులోకి వస్తాయని కియా ఇండియా ఎండి, సీఈఓ తై-జిన్ పార్క్ వెల్లడించారు. విక్ర య కేంద్రాల సంఖ్యను ప్రస్తుత 300 నుంచి 2028కి 600లకు చేరుస్తామని వివరించారు.

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలయం

### - అనంతపురం టీడీపీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి


ధర్నా చేస్తున్న టీడీపీ నేతలు

**శింగనమల, జులై 7 ప్రభాతవార్త :** రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని అనంతపురం టీడీపీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. అనంత పురం టీడీపీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ఉరవకొండ ఎమ్మె ల్యే పయ్యావుల కేశవ్, అనంతపు రం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి శింగన మలమండలం నుంచి అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, పర్వతనేని శ్రీధర్‌బాబు, గోరంట్ల మారుతినాయుడు, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, ఎస్సీ సెల్ అధ్యక్షు లు నాగరాజు, పెద్ద నాగముని, చంద్రాయుడు, కోయగూర పెద్దన్న, నరేంద్ర కుమార్ యాదవ్, లోలూరునారాయణస్వామి, ఎరిస్వామి, దాల్ వీరనారా యణ పాల్గొన్నారు.

## అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్ మరియు స్టార్ట్ అప్‌పై అవగాహన కార్యక్రమం


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఎస్కేయూ, జూలై 7, ప్రభాతవార్త:** అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్ మరియు స్టార్ట్ అప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నవీన్ లక్కుర్, ఇన్నోవేషన్ కోచ్ విచ్చేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.మూ ర్తిరావు ఖోకలే తెలియ జేశారు. ఈ సందర్బంగా నవీన్ లక్కుర్ మాట్లాడుతూ నూతన అవిష్కరణలతో వినూత్నమైన ఉద్యోగ అవకాశాలు వివిధ రంగాలలో వేలాదిగా వస్తాయని, విద్యార్థులు ఆ ఆవకాశాలను అంది పుచ్చుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధు లుగా నవీన్ లక్కుర్, కళాశాల చైర్మన్ ఎం.అనంతరాయుడు, ప్రిన్సిపల్ డాక్టర్ వి, మూర్తి రావు ఖోకలే, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డాక్టర్ ఎం.సురే ంద్రనాయుడు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామ మూర్తి, కో ఈర్డినేటర్ డాక్టర్ ఎం.ఎస్.జి.స్మిత, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌కు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు


కలెక్టరేట్ వద్ద బొమ్మనహాళ్ మండల టీడీపీ నాయకులు

**బొమ్మనహాల్, జులై 7 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించాలని, దరఖాస్తు చేసుకొన్న వారికి డ్రిప్ పరికరాలు సరఫరా చేయడంతోపాటు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రామనికి బొమ్మనహాల్ మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి టీడీపీ మండల కన్వీనర్ బలరామిరెడ్డి, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేషులు, టీడీపీ నాయకులు పయ్యావుల అనిల్, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశప్ప, మాజీ సర్పంచు బెల్లి హనుమంతురెడ్డి, కావలి ప్రభు, మాజీ ఎంపిటిసి గోపాల్, ముత్తన్న సోమనాథ్‌గౌడ్, కుమార్, రమేష్, మాజీ ఎంపిటిసి ఆనంద్, రవిచంద్ర సాగర్ తదితరులలో ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన విజయంతం చేయండి


వైసీపీ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి

**కనగానపల్లి, జులై 7 ప్రభాతవార్త :** నేడు (శనివారం) కళ్యాణదుర్గంకు రైతు దినోత్సవం, అలాగే రైతులకు బీమా పరిహారం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్నారని ఈ పర్యటన విజయవంతం చేయాలని అలాగే ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ మామిళ్ల అమర్‌నాథ్‌రెడ్డి కోరారు.

## కోనంపల్లి ప్రాథమిక పాఠశాలకు ఫర్నీచర్ వితరణ



పుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, జులై 7 ప్రభాతవార్త :** మండల పరిధిలో కోనంపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలకు అనంతపురం పట్టణ వాసులైన ఏజి శ్రీనివాస విద్యా సంస్థ వారు స్వర్గస్తులైన ఏజి శ్రీనివాసులు జ్ఞాపకార్థకంగా ఆయన సతీమణి ఏజి ప్రమీళమ్మ రూ.25వేలు రూపాయలు విలువ చేసే పుస్తకాలు, బీరువా, పెన్నులు, పలకలు, రబ్బర్లు, పేస్టులు, బ్రెస్సులు ప్రధానోపాధ్యాయులు సుధమాధవికి అందజేశారు. కోనంపల్లి పల్లి గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, నాగార్జునరెడ్డి, కమిటీ చైర్మన్ ఎరిస్వామి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పేదలకు రక్ష


ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న సర్పంచు రత్నమ్మ

**బెలుగుప్ప, జులై 7 ప్రభాతవార్త :** మండల పరిధిలో దుద్దేకుంట గ్రామం, కాలువపల్లి గ్రామంలో జగనన్న సురక్ష పేద ప్రజలకు రక్ష అని వాల్మీకి డైరెక్టర్ రామాంజినేయులు కార్యక్రమంలో ప్రజలకు తెలియజేశారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమానికి గ్రామ సర్పంచు రత్నమ్మ అధ్యక్షత వహించి పేద ప్రజలకు ఈ నాలుగు సంవత్సరాల్లో ఎన్నో సంక్షేమ పథకాలు నిర్వహించి మన భారతదేశంలో ఈ పథకాలు చూసి అన్ని రాష్ట్రాలు ఈ పథకాలపై మగ్గుచూపుతున్నాయని తెలిపారు. వచ్చిన వారికి ధృవీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్ర, డిప్యూటీ తహశీల్దారు హుస్సేన్‌పీరా, ఉపసర్పంచు హేమావతి, ఉరవకొండ మార్కెట్‌యార్డు డైరెక్టర్ హనుమంతరెడ్డి, హనుమంతరాయుడు, కాలువపల్లి సర్పంచు పెద్దన్న, ఎంపిటిసిలు వైఎస్ఆర్‌సిపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోకి విస్తృతంగా మేనిఫెస్టో కాపీల పంపిణీ


మేనిఫెస్టో కాపీలను అందిస్తున్న తెదెపా నాయకులు

**తాడిమర్రి, జులై 7 ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగించడానికి ఆ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు మాల్యవంతం విజయ్‌కుమార్, మండల టీడీపీ కన్వీనర్‌కూచి రాముల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నిడిగల్లు, నార్సింపల్లి గ్రామల్లో ప్రజలను కలిశారు. ఈసందర్భంగా తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు ఇచ్చే పలు పథకాలను వివరించారు. ఉచితంగా గ్యాస్ సిలెండర్లు, మహిళా సంఘాలకు రుణ సదుపాయం, విద్యార్థులకు 15వేల ఆర్థిక సహాయం తదితర వాటి గురించి ప్రజలకు వివరించారు. కావున రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఇందుకు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్నదరి మాజీ సర్పంచు విశ్వనాథ్, చిల్లకొండాయిపల్లి సాయి, కొనెదెల రాజశేఖర్, బిసి సెల్ నాయకులు ఆత్మకూరుశ్రీనివాసులు, రవీంద్రరెడ్డి, రామానాయుడు, నిడిగల్లు మాజీసర్పంచు నాగభూషణం, పలుగ్రామాల టీడీపీకార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పుస్తకాల పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**తాడిమర్రి, జులై 7 ప్రభాతవార్త :** ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా తాడిమర్రిలోని ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థులకు బిజెపి సీనియర్ నాయకులు బండారు కుళ్లాయప్ప, న్యాయవాది బండారు హరికృష్ణ, భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సూరి అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోండి - డాక్టర్ దివాకర్


డాక్టర్ దివాకర్

**గుడిబండ, జులై 7 ప్రభాతవార్త :** మడకశిర పట్టణంలో శ్రీ షిర్డి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఆదివారం జరిగే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దివాకర్ కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గంలోని కంటి సంబంధిత సమస్యలు ఉన్న వారు మడకశిర పట్టణంలో ఈ నెల 9వ తేది జరిగే ఉచితకంటి మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి అదే రోజున నంద్యాలలో గల శాంతిరామ్ ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయబడుతుందని కావున మడకశిర నియోజకవర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

